మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 100
పేజీలు : 3

శుక్రవారం 31.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



**మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను**

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in


# తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా



- రూ.5,265 కోట్లు నష్టం
- సీఎం చంద్రబాబు సమీక్ష

**టీ మీడియా , అక్టోబర్ 30 , అమరావతి బ్యూరో:** మొంథా తుపాను ప్రాథమిక నష్టం అంచనా దాదాపు రూ.5265 కోట్లు అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయి నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. పటిష్ఠమైన సమాచార సాంకేతిక వ్యవస్థను 16 నెలల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. నీళ్లు ఎక్కడా నిల్వ లేకుండా డ్రైన్స్?లోకి పంపగలిగామని తెలిపారు. ఎక్కడ నీరు నిలిచినా డ్రోన్లు, సీసీటీవీల ద్వారా గుర్తించి తొలగించగలిగామని అన్నారు. ఒకప్పుడు చెట్టు కూలితే తొలగించేందుకు రోజుల తరబడి సమయం పట్టేదని కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా గంటల వ్యవధిలోనే సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టం ద్వారా కాటమనేని భాస్కర్ బృందం కనబర్చిన పనితీరు అభినందనీయమని కొనియాడారు. మొత్తం సిబ్బంది అద్భుత పనితీరు కనబరిచారని ప్రశంసించారు. తుపాను నష్ట తీవ్రత తగ్గించే అంశంపై మంత్రులు క్షేత్ర స్థాయిలో, ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేష్, అనిత ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని వివరించారు. ఇప్పటికీ 35 మండలాల్లో వర్షం పడలేదని 37 కరవు మండలాలు నమోదయ్యాయని సీఎం వెల్లడించారు. నదుల అనుసంధానం జరిగితే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ తుపాను వల్ల ఎక్కువ నష్టం బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఉందని చెప్పారు.

**120 పశువులు మృతి**

వచ్చే విపత్తును ఆపలేం కానీ ప్రాణ నష్టం జరగకుండా ఎన్ని చర్యలు చేపట్టాలో అన్ని చేపట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. తుపాను వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లిందని అన్నారు. అలానే దీని వల్ల వ్యవసాయరంగానికి, ఆర్అండ్‌బీకి భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇంకా తుపాను వల్ల ఎవరూ చనిపోలేదని కానీ 120 పశువులు మృతి చెందాయని వెల్లడించారు. ఈ తుపాను వల్ల ఆర్అండ్‌బీకి ఎక్కువ నష్టం వాటిల్లిందని కానీ నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువేనని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో డ్యామ్‌లు కొట్టుకుపోయాయని సీఎం విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు పని చేయలేదని ఎక్కడా ఫిర్యాదు లేదని, మా అప్రమత్తత వల్ల నీటిపారుదల శాఖకు నష్టం తక్కువ వాటిల్లిందని అన్నారు.

శాఖల వారీగా నష్టం వివరాలు:
రాష్ట్రవ్యాప్తంగా రూ.5,265 కోట్లు నష్టం (ప్రాథమిక అంచనా)
వ్యవసాయరంగానికి రూ.829 కోట్లు.హార్టికల్చర్‌కు రూ.39 కోట్లు.మత్స్యరంగానికి రూ.1,270 కోట్ల.ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్లు.నీటిపారుదలశాఖకు రూ.207 కోట్లు.

**సిబ్బందిని కొనియాడిన సీఎం**

రాష్ట్రవ్యాప్తంగా సిబ్బంది అందరూ నిబద్ధతతో పని చేశారని ఇది చాలా సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నా కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారని కొనియాడారు. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు కానీ ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని సీఎం అన్నారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని, ఓ పద్ధతి ప్రకారం సాంకేతికతను సక్రమంగా వినియోగించామని తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు కానీ ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగిన 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఫేక్ పోస్టులపై ఆగ్రహం**

ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్టు ఉందని విమర్శించారు. శాటిలైట్ ఇమేజ్?ల ఆధారంగా పరిస్థితిని అంచనా వేశామన్నారు. గతంలో గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారని ప్రశంసించారు. వారందరికీ అభినందనలు తెలిపారు.

# పంట, రోడ్ల నష్టంపై వివరాలు ఇవ్వండి

**అధికారులకు సీఎం ఆదేశం**



**టీ మీడియా , అక్టోబర్ 30 , హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. పంటల కొనుగోళ్లపై జిల్లాల అధికారులతో చర్చించిన సీఎం ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

**రిపోర్ట్ ఇవ్వని అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలి**

ధాన్యం సేకరణ కేంద్రాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్‌హాల్స్‌కు తరలించాలని ఆదేశించారు. పౌరసరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు తగిన సూచనలు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని నియమించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి 24 గంటలకోసారి కలెక్టర్‌కు రిపోర్టు చేరాలని సూచించారు. ధాన్యం కొనుగోలుపై రిపోర్ట్ ఇవ్వని అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వరదలకు దెబ్బతిన్నరోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడూ పరిశీలిస్తుండాలని, చెరువులు, వాగులు, కల్వర్టుల వద్ద ప్రజలను ముందుగానే అలర్ట్ చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

**వరద సహాయక చర్యలకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం**

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో పర్యటించనున్నారు. ప్రతికూల వాతావరణం వల్ల ఇవాళ వరంగల్ పర్యటన వాయిదా వేసుకున్నాన్న సీఎం తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో ఉండాలని, మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేయాలని, ప్రజలను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వరద సహాయక చర్యలకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని వివరించారు.

# ఆర్‌జేడీ-కాంగ్రెస్ అభివృద్ధి చేయలేవు

**ప్రధాని మోదీ**



**టీ మీడియా , అక్టోబర్ 30 , బిహార్ :** ఆర్?జేడీ, కాంగ్రెస్ బిహార్‌ను ఎప్పటికీ అభివృద్ధి చేయలేవని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆ పార్టీలు దశాబ్దాలుగా బిహార్‌ను పాలించినా కేవలం ద్రోహం, తప్పుడు వాగ్దానాలు మాత్రమే ఇచ్చాయని ఆరోపించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముజఫర్‌పూర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆర్?జేడీ-కాంగ్రెస్‌పై ఈ మేరకు విరుచుకుపడ్డారు. రెండు పార్టీల మధ్య ఉన్న సంబంధం నీళ్లు, నూనె లాంటిదని విమర్శించారు. బిహార్ మధురమైన భాషను, సంస్కృతిని ప్రపంచంలోని ప్రతి మూలకు వ్యాప్తి చేయడం, గౌరవాన్ని పెంచడం, అభివృద్ధి చేయడం ఎన్?డీఏ, బీజేపీకి అతి పెద్ద ప్రాధాన్యత. వికసిత్ భారత్ కోసం వికసిత్ బిహార్ చాలా అవసరం. ఆర్?జేడీ, కాంగ్రెస్ బిహార్‌ను ఎప్పటికీ అభివృద్ధి చేయలేవు. కాంగ్రెస్ ఆర్?జేడీ కూటమి పాలన ఐదు 'కే' పదాల్లో చెప్పొచ్చు. కట్టా(దేశంలో తయారు చేసిన నాటు తుపాకీలు- అక్రమం), క్రూరతా(క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్(అవినీతి). కాంగ్రెస్- ఆర్?జేడీ పార్టీల నేతలు బయటకు కలిసి ఉన్నట్టు కనిపించినా అంతర్గతంగా కొట్లాడుకుంటారు. బిహార్‌లో ఆర్?జేడీ పాలనలో 35వేల నుంచి 40వేల కిడ్నాప్‌లు జరిగాయి. ఆ పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో నేటి యువత ఊహించలేరు. ఏడుస్తూ, బాధపడుతూ ఉన్న తల్లిదండ్రుల బాధలు అప్పట్లో ఆర్?జేడీకి ఏమాత్రం పట్టనట్టు ఉండేవి. నేటికీ కూడా ప్రజల సంతోషం లేదా దుఃఖం గురించి ఎలాంటి ఆందోళన లేదు' అని ప్రధాని మోదీ మండిపడ్డారు.

బిహార్?ను ఎప్పటికి అభివృద్ధి చేయలేరు : మోదీ

ఆర్?జేడీ- కాంగ్రెస్? పార్టీలు ఎక్కడ ఉంటే అక్కడ ఆటవిక రాజ్యం వస్తుందని ప్రధాని మోదీ విమర్శించారు. ఎక్కడైతే ఆర్?జేడీ, కాంగ్రెస్ పార్టీల దుష్పరిపాలన ఉంటుందో అక్కడ అభివృద్ధి జాడ కనిపించదని అన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో అక్కడ సామాజిక న్యాయం జరగదని చెప్పారు. పేదల హక్కులు దోచుకుంటారని, కొన్ని కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని అన్నారు. అలాంటి వ్యక్తులు బీహార్‌కు ఎప్పటికీ మంచి చేయలేరని ఆరోపించారు. ఆర్?జేడీ అధికారంలో ఉన్న సమయంలో షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారని అన్నారు.

ఛఠ్? పూజను డ్రామాగా పేర్కొన్న కాంగ్రెస్- ఆర్?జేడీ

ఛఠ్ పూజను కాంగ్రెస్-ఆర్?జేడీ డ్రామాగా పేర్కొన్నాయని, ఈ అవమానాన్ని బిహార్ ప్రజలు ఎన్నేళ్లయినా మర్చిపోరని ప్రధాని చెప్పారు. ఛఠ్ పండగకు యునెస్కో వారసత్వ గుర్తింపు తీసుకొచ్చేందుకు ఎన్?డీఏ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. 'ఛఠ్? పూజ తర్వాత ఇది నా మొదటి బిహార్ పర్యటన. ఇది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ పండుగు భక్తికి మాత్రమే కాదు. సమానత్వానికి నిలయం. ఛఠ్? పాటలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఓ పోటీని నిర్వహించనుంది. పోటీ విజేతను ప్రజలే నిర్ణయిస్తారు. వచ్చే ఏడాది ఛఠ్? పండుగకు ముందు విజేతలను గుర్తిస్తారు. ఛఠ్? పూజ సంప్రదాయాలను యువత పాటల ద్వారా పెద్ద నుంచి నేర్చుకుంటారు. దానిని దృష్టిలో పెట్టుకుని బహుళ కళాకారులతో కలిసి మేం ఈ ఛఠ్? పాటల పోటీని నిర్వహిస్తాం. ఇందులో దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రజలు పోటీ పడటానికి అవకాశం లభిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# అన్ని విద్యాసంస్థలు, కాలేజీల్లో తనిఖీలు

- బోధన ఫీజులపై ప్రభుత్వ విజిలెన్స్ విచారణకు ఆదేశం
- తనిఖీల్లో అక్రమాలు ఉన్నట్లు గుర్తింపు



**టీ మీడియా , అక్టోబర్ 30 , హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో బోధన ఫీజులపై ప్రభుత్వ విజిలెన్స్? విచారణకు ఆదేశించింది. కొన్ని విద్యాసంస్థలు అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను తప్పుగా వినియోగిస్తున్నాయంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అన్ని విద్యాసంస్థలు, కళాశాలల్లో తనిఖీలు నిర్వహించి నివేదిక అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.బోధన ఫీజులు, ఉపకార వేతనాల మంజూరులో అక్రమాలు, ఫిర్యాదులపై ప్రభుత్వ ఏజెన్సీలు ఇటీవల నమూనా తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో అక్రమాలు ఉన్నట్లు గుర్తించాయి. ప్రాథమిక తనిఖీ నివేదిక ప్రకారం బోధన ఫీజులు, ఉపకార వేతనాల పరిధిలోకి వచ్చే బీఈడీ, డీఈడీ సహా అన్ని కళాశాలల్లో తనిఖీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు విజిలెన్స్? డీజీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ తనిఖీల కోసం పోలీసు, సీఐడీ, ఏసీబీ, ఇంటెలిజెన్స్?, పోలీసు కమిషనరేట్ల సహాయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

**ఈ అంశాలపై విచారణ**

అనుమతులు పొందిన కళాశాలలు నిబంధనలకు లోబడి పని చేస్తున్నాయా? లేదా? విద్యార్థులు నిబంధనలకు లోబడి ప్రవేశాలు పొందుతున్నారా? అర్హులు ఉపకార వేతనాలు తీసుకుంటున్నారా?కళాశాలల్లో కోర్సుల ఆధారంగా అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది సరిగ్గా పనిచేస్తున్నారా?విద్యార్థులకు సరైన విద్యను అందించేందుకు వీలుగా కళాశాలల్లో సరైన తరగతి గదులు, ఫర్నీచర్?, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నాయా?విద్యార్థులకు ఎకడమిక్?లో కనీస హాజరు, పరీక్ష ఫలితాలను పరిగణనలోకి తీసుకుని బోధన ఫీజులు మంజూరవుతున్నాయా? అనే విషయాలను పరిశీలించనున్నారు. అలాగే ఈ తనిఖీల్లో భాగంగా ఇంకా ఏమైనా అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే తదుపరి విచారణ చేయవచ్చని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టం చేసింది.ఫీజు రీయంబర్స్?మెంట్?పై మంత్రి ఆగ్రహం : విద్యార్థుల ఫీజు రీయంబర్స్? మెంట్స్?పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్? మెంట్? బకాయలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్? చేయించడంపై, కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, సిబ్బంది ధైర్యంగా పోరాడాలి అని సూచించారు. ఆరు గ్యారంటీలు ఇస్తామని చెప్పి ఎగ్గొట్టిన కాంగ్రెస్? ప్రభుత్వాన్ని ఏం చేయాలి? అని ప్రశ్నించారు. అలాగే మాట తప్పిన కాంగ్రెస్? నేతలపై విజిలెన్స్? దాడులు చేస్తారా?, ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15 లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నా చలనం లేదా అని ఆగ్రహించారు.నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు నడిచేదెలా అని కేంద్రమంత్రి బండి సంజయ్? ప్రశ్నించారు. అధ్యాపకులకు జీతభత్యాలు, అద్దె, మెయింటెనెన్స్? ఛార్జీలు చెల్లించేదెలా? అని బండి సంజయ్? ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక సర్టిఫికెట్లు రాక, ఉద్యోగాల్లో చేరలేక, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్?మెంట్? పథకానికి తూట్లు పొడుస్తున్నారంటూ కేంద్రమంత్రి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు.నవంబరు 3 నుంచి ఆ కళాశాలలు బంద్? : ఫీజు రీయింబర్స్?మెంట్? బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్? చేస్తూ రాష్ట్రంలోని ఇంజినీరింగ్? కాలేజీలతో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు నవంబరు 3 నుంచి బంద్? చేయనున్నాయని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్? రమేశ్? బాబు తెలిపారు. రూ.1,200 కోట్ల బకాయిలను దీపావళిలోపు చెల్లిస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. దీంతో కాలేజీలు నడిపే పరిస్థితుల్లో లేమని స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టుసీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

- రాష్ట్రపతి ఆమోద ముద్ర
- నియమిస్తూ నోటీఫికేషన్ జారీ



**టీ మీడియా , అక్టోబర్ 30 , ఢిల్లీ బ్యూరో:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి అవసరమైన ప్రక్రియ పూర్తయ్యింది. సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో సుప్రీంకోర్టు 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్?ను కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబరు 24న సీజేఐగా ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ నిలవనున్నారు.జస్టిస్ సూర్యకాంత్?కు అభినందలు తెలుపుతూ కేంద్ర న్యాయమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'భారత రాజ్యాంగ ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్?ను నియమించేందుకు రాష్ట్రపతి సంతోషంగా ఉన్నారు. ఆయన నవంబర్ 24 నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు' అని పోస్టులో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్? నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. 1962 ఫిబ్రవరి 10న హరియాణా హిస్సార్ జిల్లాలోని మధ్యతరగతి కుటుంబంలో జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 1981లో అక్కడి ప్రభుత్వ పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. అదే ఏడాది హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించిన ఆయన 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్‌హరియాణాహైకోర్టున్యాయమూర్తిగానియమితులయ్యారు. అనంతరం 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. అలాగే 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు.

**కీలక తీర్పుల్లో భాగస్వామి**

దాదాపు రెండు దశాబ్దాల పాటు సేవలు అందించిన జస్టిస్ సూర్యకాంత్ కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ సభ్యుడిగా ఉన్నారు. బ్రిటీష్ కాలం నాటి దేశద్రోహ చట్టాన్ని నిలిపివేస్తూ ఇచ్చిన తీర్పులో భాగస్వామిగా ఉన్న ఆయన ఈ చట్టం కింద కొత్తగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయవద్దని తీర్పులో ఆదేశించారు. వాక్‌స్వాతంత్ర్యం, అవినీతి, బిహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం వంటి అంశాల్లో ఆయన కీలక తీర్పులను వెలువరించారు. బిహార్?లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ఈసీ తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను వెల్లడించాలని ఆదేశించిందిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. సుప్రీంకోర్టుతో పాటు అన్ని కోర్టుల బార్ అసోసియేషన్లలో మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని ఆయన ఆదేశించారు. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకాన్ని ఆయన సమర్థిస్తూ, అది రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందని తీర్పును ఇచ్చారు. ప్రస్తుతం శాశ్వత సర్వీసుల్లో మహిళా అధికారులను నియమించే పిటిషన్‌పైనా వాదనలను ఆయన వింటున్నారు.

అలాగే 1976 అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ మైనారటీ హోదాను పునఃసమీక్షించేందుకు మార్గాన్ని సుగమం చేస్తూ తీర్పు ఇచ్చిన ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. పెగాసస్?పై విచారణ జరిపిన కేసులోనూ సూర్యకాంత్ భాగస్వామిగా ఉన్నారు. రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లుల ఆమోదంపై దాఖలైన పిటిషన్ల విచారణ ధర్మాసనంలో ఆయన ఉన్నారు. 2022లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో జరిగిన భద్రతా లోపంపై దర్యాప్తు చేసేందుకు నియమించిన కమిటీలో జస్టిస్ సూర్యకాంత్ కూడా ఉన్నారు.

# ట్రంప్ వ్యాఖ్యలను ఖండించే ధైర్యం మోదీకి లేదు



- అదానీ, అంబానీ, ప్రధానిదే భారత్
- ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ

**టీ మీడియా , అక్టోబర్ 30 , నలంద :** భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించే ధైర్యం ప్రధాని మోదీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. నీతీశ్ కుమార్ పాలనలో బిహార్ పేపర్ లీకేజీలు, పేలవమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. బిహార్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు భూమి లేదని అమిత్ షా అన్న వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. అదానీ లాంటి వ్యాపారవేత్తలకు రూపాయికే భూమి ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. లోక్‌సభ

మిగతా 3లో..

# డిండి ప్రాజెక్టు వరద బీభత్సం

3లో..

# మంత్రి వర్గంలోకి అజారుద్దీన్

## తుఫాన్ బాధిత రైతులకు భరోసా ఇవ్వాలి

**నష్టంపై స్పందించని కేంద్ర, రాష్ట్రాలు**

**రూ.50వేలు పరిహారం అందించాలి - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**



**టీ మీడియా, అక్టోబర్ 30, సింగరేణి(కారేపల్లి) :** మొంథా తుఫాన్ తో చేతికి వచ్చిన పంట తుడిచిపెట్టకపోయిందని, తుఫాన్ బాధిత రైతులకు కేంద్ర, రాష్ట్రాలు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పంటలను జాన్‌వెస్లీ నాయకత్వంలో సీపీఐ(ఎం) బృందం పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో 10 జిల్లాలో తుఫాన్‌తో పంటలు తీవ్ర నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు, వర్షానికి పంట పోలాలు నీటిలో మునగటం, నేలవారటం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీతకు వచ్చిన పత్తి పంట చేనులోనే వర్షానికి తడిసి ముద్దైందన్నారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్‌తో రైతులు అతలాకుతలం అవుతున్న కేంద్ర,రాష్ట్ర పాలకులు నేటికి స్పందించక పోవటంతో విచారకరమన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేధిక పంపాలన్నారు. కేంద్రం ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం కొనుగోలు చేసి రైతు మనోధ్కెర్యం చెడకుండా చూడాలన్నారు. తుఫాన్ నష్టంపై సరిగా స్పందించకుంటే బాధితులతోపాటు , రైతులను సమీకరించి అందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్, రమావత్ శ్రీరాంనాయక్, స్కైలాబ్‌బాబు, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు రమణ, నవీన్‌రెడ్డి, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కరకపల్లి రాయమల్లు, రావూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా ,అక్టోబర్ 30 ,పెబ్బేరు:** పెబ్బేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ నూతన ఎంపీడీవోగా బిట్టు వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన ఎంపీడీవోను ఘనంగా సన్మానించారు పెబ్బేరు పట్టణాన్నిప్రగతి పథం వైపుగా నడిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు నరసింహనాయుడు కృష్ణయ్య రణధీర్ రెడ్డి మాజీ సర్పంచ్ రవికుమార్ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి గుమ్మడం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సిజిఆర్

**టీ మీడియా, అక్టోబర్ 30,మేడ్చల్**



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలోని బుడగ జంగాల కాలనీలో మిరియాల శకుంతల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులను అభినందించిన గోవర్ధన్ రెడ్డి, ప్రతి ఒక్కరూ స్వగృహ స్వప్నం సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక సేవతో పాటు ప్రజల అభివృద్ధికి సిజిఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మొగులయ్య, సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి, కుంటి మల్లేష్,సూర్యనారాయణ , నర్సింలు, బుడగజంగాల నాయకులు అంజయ్య, లింగం, శంకర్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర



**టీ మీడియా,అక్టోబర్ 30 , టేక్మాల్:** మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలం కాదులూర్ గ్రామ శివారులో గురువారం ఐకెపి వరి కొనుగోలు కేంద్రంను మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మజహర్ మరియు మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య గార్లు కలిసి ప్రారంభించారు ఈ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ. 2,389, బీ-గ్రేడ్కు రూ. 2,369 చొప్పున ధర ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గోపాల్ సీసీ సాయిబాబా మాజీ సర్పంచ్ యాదయ్య కేంద్రం నిర్వాహకులు సరూపా రాణి నర్సింలు వి ఓ ఏ మండల సమైక్య అధ్యక్షులు నవనీత గ్రామ సంగం అధ్యక్షులు నవీన ఎన్ హరి,మాసన్నగారి నాగరాజు,బాల్రాజ్ గౌడ్, ఓబలి మాలేషం,నిఖిల్ సికిందర్, నర్సింలు, అశోక్, శేఖర్, హంబ్రియ, సురేష్, రైతులు, గ్రామస్థులు,నాయకులు పాల్గొన్నారు.

## అందరం సమానత్వంగా ఉండాలి

**-టేక్మాల్ ఎస్సై రాజేష్ ,**



**టీ మీడియా, అక్టోబర్ 30, టేక్మాల్ :**టేక్మాల్ మండల కేంద్రంలో గురువారం రోజు పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టేక్మాల్ ఎస్సై రాజేష్ , టేక్మాల్ ఆర్ఐ సాయి శ్రీకాంత్ గారు మాట్లాడుతూ సమాజంలో కుల మతాలకతీతంగా అందరూ సోదరభావంతో కలిసి ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు సంపూర్ణంగా నిర్మూలించుటకై సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఈవో రాకేష్, టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, నాయకులు చింత రవి, గుమ్మడి దేవేందర్, చింత శంకరయ్య, ఏసురత్నం, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## పీఎం ఉజ్వల యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

**-బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ సిద్దిరాములు..**

**టీ మీడియా ,అక్టోబర్ 30, టేక్మాల్:**



నిరుపేదలకు అండగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉండి, గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది..కావున టేక్మాల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన, నిరుపేద మహిళలు ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం దరకాస్తులు చేసుకోవాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ సిద్దిరాములు కోరారు..ఈ కనెక్షన్ కోసం కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, మూడు ఫోటోలు, బ్యాంక్ ఖాతా వివరాలు, కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్సులను అందుబాటులోని గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు అందించాలని సూచించారు.వీరిలో రెడ్యా నాయక్,బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కోయిలకొండ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిజిల్ దొంగల అరెస్ట్



**టీ మీడియా అక్టోబర్ 30, (మెదక్) పెద్ద శంకరంపేట:** డీజిల్ దొంగలను పెద్ద శంకరంపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, అక్టోబర్ 29న చిల్లపల్లి బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనం ను ఆపి పరిశీలించగా 6 ఖాళీ డబ్బాలు దొరికాయి.. విచారణలో సభావత్ రాహుల్ (వనపర్తి), కురుమ గణేష్ (కామారెడ్డి), తోకల నాగరాజు (మహబూబ్నగర్) లు ఈజీ మనికి అలవాటు పడిన వీరు తమ అవసరాలకు డబ్బు కావాలని ఒక పథకంతో డీజిల్ దొంగతనంలో పాలుపంచుకున్నట్లు బయటపడింది. రోడ్డు పక్కన ఆపి ఉన్న లారీ లో డీజిల్ దొంగలించి..బోరబండకు చెందిన అన్వర్ అనే వ్యక్తి లారీల నుండి దొంగలించిన డీజిల్ అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు. ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించగా ప్రధాన నిందితుడు అన్వర్ పరారీలో ఉన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తుపాను ప్రభావం

**- రైతుల ఆవేదన**



**టీ మీడియా , అక్టోబర్ 30 , అమరావతి :** మొంథా తుపాన్ ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలపైనా ప్రభావం చూపింది. భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. తోతట్టు ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల రోడ్లపైకి వర్షపు నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తుపాన్ ధాటికి పంట నష్టం వాటిల్లి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.తుపాన్ ప్రభావంతో విశాఖ జిల్లా గాజువాక పరిధిలోని గవర జగ్గయ్యపాలెం కాలనీలోకి వర్షపు నీరు చేరింది. దీంతో కాలనీ మొత్తం నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గవర జగ్గయ్యపాలెం, నతయ్యపాలెం ప్రాంతాల్లో వర్షపునీరు ఇళ్లను ముంచెత్తింది. భీమునిపట్నం, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో వరి పంట నీట మునిగింది. తుపాన్ తీవ్రతకు అల్లూరి జిల్లా విశాఖ - కిరండోల్ సింగిల్ రైల్వే లైన్‌లో టర్నల్ నెంబర్ 32 ఏ -చిమిడిపల్లి - బొర్రా గుహలు రైల్వే స్టేషన్ల మధ్యలో ట్రాక్ పూర్తిగా దెబ్బ తింది.

## పలు జిల్లాల్లో దెబ్బతిన్న పంటలు

భారీ వర్షాలకు అనకాపల్లిలోని శారద నది ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. అనకాపల్లి మండలం వేంకపాలెం వద్ద వెదుర్లగెడ్డ నుంచి నీరు రహదారిపై ప్రవహిస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాలకు అనకాపల్లి జిల్లాలో 1278 హెక్టార్లలో వరి పంట నీటి మునిగినట్లు అధికారులు అంచనా వేశారు.విజయనగరం జిల్లా రాజాం నియోజవర్గంలో వర్షాలకు గెడ్డలు, వాగులు పొంగు పొర్లుతున్నాయి. రెల్లిగెడ్డ ఉద్ధృతితో సిరిపురం - పొందూరు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండవకుర్తి -టీడీ వలస గ్రామాల మధ్య కూడా అధికారులు రాకపోకలు నిలిపివేశారు. తుపాన్ ప్రభావంతో రాజాం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వరి పంట నేలకొరిగింది.పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి వర్షపు నీరు చేరింది. ముందస్తుగా మందులు, రికార్డులు, కంప్యూటర్లు వేరే ప్రదేశానికి తరలించారు. మామిడిపల్లి ముందు ఉన్న సువర్ణముఖి బ్రిడ్జిపై నీటి ప్రవాహం పెరగడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

**17 మండలాల్లో నీటమునిగిన వరి పంటలు**

తుపాన్? ధాటికి తూర్పుగోదావరి జిల్లాలో వరి పంట పలుచోట్ల నేలకొరిగింది. జిల్లాలోని 17 మండలాల్లో 6170 హెక్టార్లలో వరి పంటలు నీటమునిగింది. పంట చేతికొచ్చే సమయంలో నష్టపోయామని రైతులు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. పొలమూరు, మహేంద్రవాడ గ్రామాల్లో నీటమునిగిన పంట పొలాలను అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పరిశీలించారు. పంట నష్టంపై సీఎం చంద్రబాబుకు నివేదిక అందించి రైతులను ఆదుకుంటామన్నారు.18 ఎకరాలు కౌలుకు చేస్తున్నాం. ఎకరానికి సుమారుగా రూ.30 వేలు ఖర్చు అయ్యింది. వరి చేను నేలకొరిగింది. వర్షం కురవకపోతే ఫర్వాలేదు. ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపించాలని కోరుకుంటున్నాం. రైతులుఅంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో పలు నివాస గృహాలు ముంపు బారిన పడ్డాయి. మోకాళ్లలోతు నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు గ్రామంలో పర్యటించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## రైతులకు అండగా ఉండండి

- **10,530 మెట్రిక్ టన్నులుకొనుగోలు**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**టీ మీడియా ,అక్టోబర్ 30, మెదక్ జిల్లా ప్రతినిధి:**ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని. రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.గురువారం మెదక్ జిల్లా హవేలీఘన్పూర్ మండలం శాలిపేట్ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో 10, 530 మెట్రిక్ టన్నుల ధాన్యం. కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి.ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలనీ. వర్షం వల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్ లకు తరలించాలన్నారు.వాతావరణ దృష్ట్యా. రైతులు కూడా తేమ శాతం వచ్చాక నే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలన్నారు.కొద్దిగా తడిసిన ధాన్యం అరబెట్టుకునేందుకు టార్పాలిన్ లను ఇచ్చి రైతులకు సహకరించాలన్నారు.నవంబర్ మొదటి వారం లో ఇంకా ఎక్కువ దాన్యం వచ్చే అవకాశం ఉంటుందని. ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో. వేగవంతంగా జరగాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో.అధికారులు కూడా అంతే శ్రద్ధగా..బాధ్యతగా విధులు నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని.. ప్రతి కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రతి కేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు. ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని. ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలన్నారు.జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో... కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని... ప్రాపర్ గా అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని... నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి స్పందించాలి.

**-వాగులో యువకుడి జలదీక్ష**



**టీ మీడియా ,అక్టోబర్ 30, కొల్లాపూర్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పశువుల వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఆ గ్రామ యువకుడు చంద్రయ్య యాదవ్ గురువారం ఉదయం 8 గంటల నుంచి చేపట్టిన జల దీక్ష సాయంత్రం 6 గంటల తర్వాత కూడా కొనసాగుతుంది.ఎన్నో దశాబ్దాల నుంచి పశువుల వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ ఉన్న ఆ డిమాండ్‌ను రాజకీయ డిమాండ్‌గా మాత్రమే ఉంచారని, వర్షాలు వచ్చిన ప్రతిసారి వాగును దాటలేక రైతులు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు తీసుకువెళ్లేందుకు కూడా పశువుల వాగును దాటవలసి ఉందన్నారు. కొన్ని సందర్భాలలో దహన సంస్కారాలను నిర్వహించేందుకు ఉధృతంగా ప్రవహిస్తున్న పశువుల వాగును దాటేందుకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని ఆ యువకుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నోసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు వంతెన నిర్మాణం పట్టాలని విజ్ఞప్తులు చేసిన పట్టించుకోలేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పశువుల వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని దీంతో రైతులు కూలీలు వాగును దాటేందుకు వీలు కావడం లేదన్నారు. మహిళలు ఆత్మగౌరవాన్ని చంపుకొని వాగును దాటే పరిస్థితిని చూడలేక జల దీక్ష చేపట్టినట్లు యువకుడు నమస్తే తెలంగాణతో వెల్లడించాడు. న్యాయమైన డిమాండ్ కోసం గ్రామ యువకుడు దీక్ష చేపట్టి పది గంటలు గడుస్తున్నా పాలకులు అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజా సమస్యల పట్ల వారికి ఉన్న నిర్లక్ష్య వైఖరి స్పష్టం అవుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రూ. 2 కోట్ల 40 లక్షలు మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యే బీరం**

ఈ వంతెన నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రామాపురం గ్రామ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి ప్రత్యేక చొరవతో రూ. 2 కోట్ల 40 లక్షలను మంజూరు చేయించడంతో పాటు శంకుస్థాపన కూడా చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో వంతెన నిర్మాణ పనులను పక్కన పెట్టడం మూలంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చింది.

## డబ్బులిస్తే ఏదైనా చేసుకోవచ్చు

- **అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఫామ్‌హౌస్‌లు**
- **పార్టీలు నిర్వహిస్తూ అక్రమార్జన**



**టీ మీడియా , అక్టోబర్ 30, హైదరాబాద్ బ్యూరో :** నగర శివార్లలోని ఫామ్‌హౌస్‌లు రాత్రివేళ వినోదాలకు కేరాఫ్ అడ్రస్?గా మారుతున్నాయి. మందు, విందు పుట్టినరోజు వేడుకలతో పాటు ముజ్రా, రేవ్ పార్టీలూ కొనసాగుతున్నాయి. కొన్నింటిలో ఏకంగా డ్రగ్స్ పార్టీలూ జరుగుతున్నాయి. రాజధాని పరిసర ప్రాంతాల్లో కొన్ని ఫామ్‌హౌస్‌లను మినహాయిస్తే రంగారెడ్డి జిల్లాలోని 900 ఫామ్‌హౌస్‌లకు సంబంధిత అధికారుల నుంచి తగిన అనుమతుల్లేవు. రెవెన్యూ రికార్డుల్లో ఇవి పంట పొలాలు, భూములు గానే ఉంటాయి. వాస్తవానికి వ్యవసాయ భూమిని ఇతర అవసరాలకు ఉపయోగించుకోవాలంటే కచ్చితంగా నాలా కన్వర్షన్(వ్యవసాయేత భూమి)గా మార్చుకోవాలి. కానీ కొందరు మాత్రం తమకు నిబంధనలేమీ పట్టవన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయేతర భూమిగా మార్చుకోకుండానే నిర్మాణాలు చేసేస్తున్నారు. మంచాల మండలం లింగంపల్లిలో కొద్దిరోజుల క్రితం ఓ ఫామ్‌హౌస్‌లో ముజ్రాపార్టీ నిర్వహించిన విషయం విదితమే. ఇటీవల కాలంలో కొన్ని ఫామ్?హౌస్?లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి.

**అక్రమార్కులకు ఆదాయ వనరు :** శంషాబాద్, రాజేంద్రనగర్, షాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, జన్వాడ, మొయినాబాద్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో ఎక్కువ సంఖ్యలో ఫామ్‌హౌస్‌లున్నాయి. కొంతమంది వీటిని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. ముజ్రా పార్టీలు నిర్వహిస్తామంటూ సోషల్? మీడియాలో సందేశాలు పంపుతున్నారు. శుక్ర, శనివారాల్లో ప్రత్యేక ఏర్పాట్లు, పోలీసుల తనిఖీలు ఉండవంటూ వారికి భరోసా ఇస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా పార్టీలు నిర్వహిస్తూ నిబంధనలను అతిక్రమిస్తున్నారు. కొంతమంది ఈ ఫాంహౌస్?లను కోడి పందేలు తదితరాల నిర్వహణకూ ఉపయోగిస్తున్నట్లుగా కొద్ది రోజుల క్రితం పోలీసు తనిఖీల్లో బయటపడింది.

జరిగిన కొన్ని ఘటనలు :

**ఫామ్?హౌస్?లో మైనర్ల ట్రాప్?హౌస్ పార్టీ** : అక్టోబర్?లో మొయినాబాద్?లోని ఓ ఫామ్?హౌస్?లో మైనర్ల పార్టీ వ్యవహారం తెలిసిందే. వివరాల్లోకి వెళితే నగరానికి ఒక డీజే ఇన్?స్టాలో ట్రాప్?హౌస్? 9 పేరుతో అకౌంట్? నిర్వహించేవాడు. మొయినాబాద్? ఫామ్?హౌస్?లో ట్రాప్?హౌస్? నిర్వహిస్తున్నట్లుగా విపరీతంగా ప్రకటనలు గుప్పించి అందరినీ ఊరించాడు. ఒక్కరికైతే రూ.1,600, జంటగా వస్తే రూ.2,800గా నిర్ణయించాడు. ఇన్?స్టాలో ఇది చూసి మైనర్లు సిద్ధమయ్యారు. మొయినాబాద్?లోని ఓ ఫామ్?హౌస్?కు చేరారు. పోలీసులకు ఈ సమాచారం అందడంతో దాడులు నిర్వహించి వారిని పట్టుకున్నారు.

**ఫామ్?హౌస్?లో పోలీసుల దాడులు**

ఈ ఏడాది ఆగస్టులో రంగారెడ్డి జిల్లా మొయినాబాద్? మండలం బాకారంలోని ఓ ఫామ్?హౌస్?లో పోలీసులు దాడులు నిర్వహించారు. అక్కడ ఉగాండా, కెన్యాతో పాటు మరో రెండు ఆఫ్రికన్ దేశాలకు చెందిన 51 మందిని గుర్తించారు. అక్కడ జరిగిన పార్టీలో డ్రగ్స్?, గంజాయి వాడుతున్నట్లుగా సమాచారం రావడంతో దాడులు నిర్వహించారు. పలు మద్యం బాటిళ్లను గుర్తించారు.

**నిబంధనలకు విరుద్ధంగా :** మహేశ్వరం, మొయినాబాద్ మండలాల్లో అత్యధికంగా 500 వరకు ఫామ్‌హౌస్‌లు ఉండగా కోహెడలో 35 ఉన్నాయి. పంచాయతీ, పురపాలక అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం లేదు. నిబంధనల ప్రకారం కట్టాలంటే వ్యవసాయేతర భూమిగా ముందు మార్చుకోవాల్సి ఉంటుంది. 300 మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉంటే హెచ్ఎండీఏ నుంచి అనుమతి తప్పనిసరి. కానీ ఎవరూ అలా చేయడం లేదు. ఓ వైపు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ, మరోవైపు చీకటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. కొన్ని ఫామ్?హౌస్?లపై పోలీసులు ఇప్పటికే దాడులు నిర్వహించి పట్టుకున్నారు. మరింత నిఘా పెంచాల్సి ఉంది.

## సామాన్య భక్తులకు టీటీడీ పెద్దపీట

**నూతన షెడ్లు, శాశ్వత క్యూలైన్ల పొడిగింపు**



**టీ మీడియా , అక్టోబర్ 30 , అమరావతి :** శ్రీవారి భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు తిరుమల తిరుపతి దేవస్థానం పెద్దపీట వేస్తోంది. శ్రీవారి సమయ నిర్దేశిత దర్శన టోకెన్లు (ఎస్ఎస్‌డీ) కలిగిన భక్తులు తిరుమలలో పడుతున్న ఇక్కట్లను తొలగించేలా టీటీడీ ధర్మకర్తల మండలి తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుపతిలో ప్రతిరోజూ దాదాపు 12 వేల నుంచి 16 వేల వరకు ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేస్తారు. వీటిని పొందిన భక్తులు తిరుమలకు వచ్చాక స్థానిక ఎంబీసీ ప్రాంతంలోని ఏటీజీహెచ్ అతిథి గృహం సమీపంలోని ప్రవేశమార్గం నుంచి క్యూలైన్‌లోకి వెళ్లాలి. ఈ ప్రాంతం ఇరుగ్గా ఉండటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని విస్తరించాలని బోర్డు నిర్ణయించింది. ఇక్కడ నూతనంగా నాలుగు వేల మంది భక్తులు కూర్చునేలా నూతన షెడ్, క్యూలైన్ల ప్రవేశమార్గాన్ని నిర్మించనున్నారు.దీంతో భక్తులు ఎండ, వర్షానికి ఇబ్బంది పడకుండా షెడ్లలో సేదతీరుతూ క్యూలైన్‌లోకి వెళ్లేందుకు మార్గం సుగమం కానుంది. ప్రస్తుతం సర్వదర్శనం శాశ్వత క్యూలైన్లు రింగురోడ్డులో కృష్ణతేజ నుంచి బాటగంగమ్మ ఆలయం వరకు మాత్రమే ఉన్నాయి. కొంతకాలంగా వారాంతంలో భక్తుల రద్దీ పెరగడంతో గోగర్భం డ్యామ్ కూడలి వరకు భక్తులు వేచి ఉంటున్నారు. ఆ నేపథ్యంలో బాటగంగమ్మ ఆలయం నుంచి గోగర్భం జలాశయం కూడలి వరకు సుమారు మూడు కి.మీ. మేర రూ.12 కోట్లతో శాశ్వత క్యూలైన్లు, రూ.5.60 కోట్లతో మరుగుదొడ్లు, భక్తులు సేదదీరేందుకు విశ్రాంతి షెడ్లు నిర్మించనున్నారు.ఇదిలా ఉండగా మరోవైపు శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా 5 వేల ఆలయాలు నిర్మించడానికి టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయంతో గిరిజన తాండాలు గోవింద నామస్మరణలతో మారుమోగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థాన పర్యవేక్షణలో దేవాదాయశాఖ ద్వారా రూ. 750 కోట్ల శ్రీవాణి ట్రస్ట్ నిధులతో రాష్ట్రంలో గోవిందుడి ఆలయాలు నిర్మించాలని టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మతమార్పిడులు అరికట్టడం హిందూ ధర్మ పరిరక్షణ, వ్యాప్తి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా ఆలయ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. నిధుల కొరత లేకుండా శ్రీవాణి ట్రస్ట్ నుంచి రూ. 175 కోట్ల దేవాదాయ శాఖకు బదిలీ చేయాలని నిర్ణయించారు.వైఎస్సార్సీపీ హయాంలో శ్రీవాణి ట్రస్ట్ నిధులు దారిమళ్లాయన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పర్యవేక్షణకు వీలుగా దేవదాయశాఖ ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించాలని నిర్ణయించారు. ఆలయ నిర్మాణాలు ప్రారంభించాక వివిధ దశల్లో చిత్రాలను పోర్టల్‌లో అప్లోడ్ చేసేలా నిబంధనలు రూపొందించారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామాల జనాభా, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని 3 రకాల ఆలయాలను నిర్మించాలని ధర్మకర్తల మండలి నిర్ణయించింది. ఇందుకు 10లక్షలు,15లక్షలు,20లక్షలరూపాయల చొప్పుననిధులు కేటాయిం చనున్నట్లుసంబంధిత అధికారులు తెలుపుతున్నారు.

## పిల్లల చదువుకై ప్రాణాలను లెక్కచేయని పంతులు.!

**-ప్రమాదకర స్థాయిలో వాగు దాటిన టీచర్..**



**టీ మీడియా , అక్టోబర్ 30 ,నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో ఓ ప్రభుత్వ టీచర్ పాఠశాలకు చేరేందుకు ప్రమాదకరస్థాయిలో ఉన్న వాగు దాటి సాహసించాడు. తనని నమ్ముకుని పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం ఎలాగైనా పాఠశాల చేరేందుకు ప్రమాదకర పరిస్థితుల్లో వాగు దాటారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం రాజాపూర్ గ్రామంలో వెలుగు చూసింది. రాజాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు పండిట్ దేవరపాగ ప్రభాకర్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు.గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగిపల్లి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో గురువారం ఎలాగైనా పాఠశాలకు వెళ్లాలనే ఉద్దేశంతో మారుమూల గ్రామాల మీదుగా చిన్నచిన్న వాగులు దాటుకుంటూ పాఠశాలకు చేరుకున్నాడు. మాచుపల్లి సింగాయపల్లి గ్రామాల మధ్యలో ఉన్నా వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా గ్రామస్థుల సహకారంతో వాగు దాటారు. దింతో ఉపాధ్యాయుడి నిబద్ధతను గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి..**



**టీ మీడియా , అక్టోబర్ 30 ,సుల్తానాబాద్ :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం తుఫాన్ కారణంగా భారీ వర్షాలకు తడిసినా ధాన్యాన్ని ప్రభుత్వమే ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు, గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మొంత తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షానికి తడిసిన ధాన్యాన్ని దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నిన్న కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు, అలాగే పోయిన ఏసంగీ సన్న వడ్లకు బోనసిస్తానని మాయమాటలు చెప్పి రైతులను మోసం చేశారని, ఇప్పటికైనా చెప్పిన విధంగా రైతులకు బోనస్ డబ్బులు ఇవ్వాలని అన్నారు... ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ సర్పంచ్లు రాజమల్లయ్య, రాజు, నాయకులు పాల రామారావు, సూర శ్యామ్, మనోజ్ గౌడ్, గొట్టం మహేష్ , సంపత్ , సతీష్, అరుణ్ , కనకం శంకర్, దయాకర్, ఎండి, రఫీక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 3 రోజుల జైలు శిక్ష

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు..**



**టీ మీడియా , అక్టోబర్ 30 ,రామగుండం:** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తి 3 రోజుల జైలు శిక్ష పడినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు తెలిపారు. సీఐ ఆధ్వర్యంలో డ్రంక్%ఢ%డ్రైవ్ లో దొరికిన నలుగురిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని వెంకటేష్ దుర్వ గారి ముందు హాజరుపరుచగా 3 గురికి రూ. 6 వేలు జరిమానా విధించారని, రాయమల్లు అనే వ్యక్తి రెండవసారి పట్టుబడగా 3 రోజుల జైలు శిక్ష విధించడంతో కరీంనగర్ జిల్లా జైలుకు తరలించామని సీఐ తెలిపారు.

## ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద

**- రెండో ప్రమాద హెచ్చరిక జారీ**



**టీ మీడియా , అక్టోబర్ 30 , విజయవాడ :** ఎగువన కురిసిన భారీ వర్షాలకు కృష్ణా, ఉపనదులకు భారీ వరద వస్తోందని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరదను ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. గురువారం ప్రకాశం బ్యారేజికి 6 నుంచి 6.5 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. ఈక్రమంలో దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణా డెల్టా పరిధిలో అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ మందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఆ జిల్లాల్లో అధిక వర్షాలు**

ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వాగులు పొంగుతుండటంతో ఆయా జిల్లాల కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుండ్లకమ్మ నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వాగులు, కాలువ గట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం అధికారులు ప్రకాశం బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 5,38,867 క్యూసెక్కులుగా ఉంది. దీంతో కృష్ణా నదీ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద వస్తే దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తాం. క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో వాగుల ఉద్ధృతి దృష్ట్యా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలి. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో వాగుల ఉద్ధృతి దృష్ట్యా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలి. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో వాగుల ఉద్ధృతి దృష్ట్యా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలి.

గుండ్లకమ్మ నుంచి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నాం. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ఏలేరు రిజర్వాయర్‌కు వరద తగ్గుముఖం పట్టింది. రిజర్వాయర్‌కు 30 వేల క్యూసెక్కులు చేరినా ఎలాంటి ప్రమాదం లేదు. రేపటికి వరద తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నాం. తెలంగాణలో భారీ వర్షాల వల్ల వరద ప్రభావం పెరుగుతోంది." – నిమ్మల రామానాయుడు , జలవనరుల శాఖ మంత్రికృష్ణా ఉప నదుల్లో భారీగా వరద ప్రవాహం: మరోవైపు కృష్ణా నది ఉప నదుల్లో భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతంలో వర్షాలకు కృష్ణా నది ఉప నదుల్లోకి వరద చేరుతోంది. ప్రకాశం బ్యారేజీకి ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 5,38,867 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. కట్టలు ఎత్తు తక్కువగా ఉన్నచోట పొంగి ప్రవహిస్తుండటంతో కొండపాటూరులో వరద నీరు పొలాలను ముంచెత్తింది. అదే విధంగా అప్పాపురం గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది. వరద పెరిగితే కట్టలు తెగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం.

**-మంత్రి పొన్నం ప్రభాకర్**



**టీ మీడియా , అక్టోబర్ 30 , చిగురుమామిడి :** తుఫాన్ ప్రభావంతో వరి, మొక్కజొన్న పంటను నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, రైతన్నలు ఎవరూ అధైర్య పడొద్దని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని సీతారాంపూర్, ఇందుర్తి గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటలు, ఇందుర్తి కోహెడ మధ్య ప్రవహిస్తున్న ఎల్లమ్మ వాగును గురువారం పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చాలాకాలంగా ఇందుర్తి నుండి కోహెడ వంతెన పూర్తిగా దెబ్బతిందని, హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేస్తానన్నారు. మండల అధికారులు అప్రమత్తంగా ఉండడం వల్లే ఎలాంటి ప్రమాదాలు జరగలేదన్నారు. సీఎం జిల్లా పర్యటనలో భాగంగా బ్రిడ్జి ఏర్పాటుపై ప్రిపరేషన్ అందజేస్తామన్నారు. కరీంనగర్ సిద్దిపేట జిల్లా సరిహద్దు మధ్య ఉన్న ఈ వంతెన రెండు జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వరదల ద్వారా నష్టపోయిన రోడ్లు, పంటల నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తరతకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు. మండలంలో కూలిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న పంటలను, ఆస్తి నష్టం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద ప్రవాహంతో వరి పొలాల్లో పూర్తిగా ఇసుక బీటలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి అన్ని విధాల న్యాయం చేస్తామన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాంఖడే, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీవో కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

## ఏపీఓపై చర్యలు తీసుకోవాలి

### ఫీల్డ్ అసిస్టెంట్ల డిమాండ్..



**టీ మీడియా , అక్టోబర్ 30 ,మందమర్రి:** మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలను కోత విధించిన ఏపీఓ నవీన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ కు ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్య మాట్లాడుతూ మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ల అక్టోబర్ నెల వేతనం నుండి 250/- ప్రతి ఒక్కరి నుండి మినహాయించారని, కారణాలు చెప్పకుండా వేతనాలలో కోత విధించడం సరైంది కాదన్నారు. ఇది ఇలా ఉండగా సారగపెల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కు 1397/- శంకర్పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కు 1011/రూ అధిక మొత్తంలో వేతనాలలో కోత విధించడం సరైనది కాదన్నారు. సరైన కారణాలు చూపకుండా, సమాచారం లేకుండా వేతనాలలో కోత విధించిన ఏపీఓపై కఠిన చర్యలు చర్యలు తీసుకొని తమ వేతనం తమకు ఇప్పించాలని వారు అధికారులను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్లు శెట్టి సత్యనారాయణ, లింగాల రాజేందర్, సెగ్గం శంకరయ్య, ఎన్ బాపు, భోగి జ్యోతిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- జంక్షన్ల వద్ద పకడ్బందీ కార్యాచరణ అమలు..
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..



**టీ మీడియా , అక్టోబర్ 30 ,పెద్దపల్లి బ్యూరో :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.వనజ లతో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సుల్తానాబాద్, పెద్దపల్లి, బసంత్ నగర్, ఎన్.టి.పిసి, గోదావరిఖని 1-టౌన్ లో అధికంగా ప్రమాదాలు జరిగే 28 హాట్ స్పాట్ లను గుర్తించి రూ. 27 లక్షలతో ఎల్.ఈ.డి. హై మాస్ లైట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బసంత్ నగర్ లో మరో 2 చోట్ల రూ. 5 లక్షలతో హై మాస్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని పట్టణంలో రూ. 15 లక్షలతో నూతన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు పై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన మేర స్ప్రింకర్లర్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డుపై పశువులు విడిచిపెట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ రూ. 10 వేల రూపాయల జరిమానా విధించాలని, పశువులను గోశాలలకు తరలించాలని, జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, హెచ్.కే.ఆర్ సిబ్బంది మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్దపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మేర రొడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలని, రొడ్డు విస్తరణ సజావుగా జరిగేలా మున్సిపల్ అధికారులు చొరవతీసుకుని సంబంధిత వీధి వ్యాపారులను ఒప్పించాలని అన్నారు.

డివైడర్ లను పరిశీలించి అక్కడ ప్రమాదాల జర్గకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, రామగుండం నగరంలో అవసరమైన చోట సిసి కేమేరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని, జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం జరిగిన ప్రమాదాలపై రిపోర్ట్ అందించాలని, పట్టణ ప్రాంతాలలో రోడ్డు స్ట్రిప్స్ , రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్, కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి, సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలోకి అజారుద్దీన్

### బీజేపీ ఈసీకి ఫిర్యాదు



**టీ మీడియా , అక్టోబర్ 30 , హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీకి ఉన్న మైనస్‌లను ప్లస్ చేస్తోంది అధిష్టానం. తెలంగాణ కేబినెట్‌లో ముస్లింలు లేరన్న విపక్షాల విమర్శలకు కేబినెట్ విస్తరణతో సమాధానం చెప్పబోతోంది. ఈనెల 31న తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని.. అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఇప్పటికే అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది.. ఆయన ప్రమాణస్వీకారం చేసిన ఆరు నెలలలోగా మంత్రి పదవి ఇవ్వనుంది కాంగ్రెస్ అధిష్టానం.. అయితే.. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై భారతీయ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. ఇందుకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికనే ప్రధాన కారణంగా చెబుతుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తుంది. కానీ, ఈ రెండేళ్లలో మైనార్టీల మీద లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు చూపిస్తున్నారంటూ పేర్కొంటోంది.. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ కావాలనే మాజీ క్రికెటర్, కాంగ్రెస్ ముస్లిం నేత అజారుద్దీన్ కు మంత్రి పదవి అప్పగిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయమై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డిని బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్, సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి తో పాటు లీగల్ సెల్ కలిసి ఫిర్యాదు చేసింది.

అజారుద్దీన్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీలో దిగి.. ఓడిపోయారు. అయితే.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముస్లిం ఓట్లను మభ్యపెట్టే విధంగా ఈ మంత్రివర్గ విస్తరణ ఉంది. హైదరాబాద్ పరిధిలో ఎన్నిసి కోడ్ కేవలం జూబ్లీహిల్స్ పరిమితమైనప్పటికీ.. ఇది జూబ్లీహిల్స్‌లోని ఓటర్లను సైతం ప్రభావితం చేస్తున్నందున ఎన్నిసి కోడ్ ఉల్లంఘన కింద పరిగణలోకి తీసుకోవాలి" అని.. ఎలక్షన్ కమిషన్ కు బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ఓటర్లను ప్రభావితం చేసే ఏ నిర్ణయమైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందికే వస్తుందని.. మంత్రివర్గ విస్తరణ సైతం ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాయిదా వేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఈసీని కోరారు. ఎన్నికల అధికారులు న్యాయ నిపుణులతో చర్చించి సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలుస్తుంది. కెబినెట్ విసరణ వేళ.. ఈసీ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందో వేచి చూడాల్సి ఉం

# డిండి ప్రాజెక్టు వరద బీభత్సం

- హైదరాబాద్-శ్రీశైలం హైవేపై వాహనాల దారి మళ్లింపు



**టీ మీడియా , అక్టోబర్ 30 , నాగర్? కర్నూలు :** మొంథా తుపాను ప్రభావం తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపింది. డిండి రిజర్వాయర్? వరద ఉద్ధృతితో జాతీయ రహదారి కోతకు గురైంది. దీంతో హైదరాబాద్?-శ్రీశైలం నేషనల్? హైవేపై వాహనాలను ట్రాఫిక్? పోలీసులు దారి మళ్లిస్తున్నారు. నాగర్? కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం లత్తీపూర్? వద్ద జాతీయ రహదారి కోతకు గురైంది. గురువారం సాయంత్రం నుంచి సమీప ప్రాంతాల మీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు.

వాహనాదారులు ఆవేదన వ్యక్తం

శ్రీశైలం నుంచి వచ్చే వాహనాలు హాజీపూర్, డిండి చింతపల్లి, కొండారెడ్డిపల్లి మీదుగా పంపిస్తున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను కల్వకుర్తి మీదుగా మళ్లించారు. అలా కొండారెడ్డిపల్లి, డిండి, చింతపల్లి, హాజీపూర్? మీదుగా దారి మళ్లిస్తున్నారు. గ్రామాలన్నీ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ పునరుద్ధరణకు అధికారుల చర్యలు

డిండి ప్రాజెక్టు వరద ఉద్ధృతితో ట్రాన్స్?ఫార్మర్? దెబ్బతింది. వరద ఉద్ధృతితో పలుచోట్ల విద్యుత్? స్తంభాలు నేలకొరిగాయి. వరద ఉద్ధృతికి పలు చోట్ల ట్రాన్స్?ఫార్మర్లు కొట్టుకుపోయాయి. అచ్చంపేట సబ్?స్టేషన్? నుంచి డిండి సబ్?స్టేషన్?కు విద్యుత్? సరఫరా నిలిచిపోయింది. ఆకారం, కంబాలపల్లి సబ్?స్టేషన్? పరిధిలో 350 స్తంభాలు దెబ్బతిన్నాయి. డిండి సబ్?స్టేషన్?లో విద్యుత్? పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపట్టారు.

రోడ్ల శాశ్వత పునరుద్ధరణకు రూ.225 కోట్లు అవసరం

రాష్ట్రంలో మొంథా తుపాను కారణంగా 230 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు, భవనాలశాఖ పూర్తి అప్రమత్తతతో ఉందన్నారు. ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, కాజ్‌వేల పునరుద్ధరణకు రూ.7 కోట్లు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. దెబ్బతిన్న రోడ్లను శాశ్వత పునరుద్ధరణకు రూ.225 కోట్లు అవసరమని వివరించారు. తుపాను వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి తెలిపారు. వేల ఎకరాల్లో పత్తి, వరి పంటలు దెబ్బతిన్నట్లు వివరించారు. ఐకేపీ సెంటర్లలో దాదాపు 2 లక్షల టన్నుల ధాన్యం నిల్వలు ఉన్నాయని, పత్తి తేమ శాతం గురించి ఇప్పటికే సీసీఐ ఛైర్మన్?ను కలిశానని చెప్పారు. నిబంధన సడలించాలని రైతుల పక్షాన ముంబయికి వెళ్లి విజ్ఞప్తి చేశానని ఆయన వివరించారు.

## దాబాలపై పోలీసుల దాడులు

**మద్యం స్వాధీనం**



**టీ మీడియా , అక్టోబర్ 30 ,కోటపల్లి :** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మహారాష్ట్ర శివారు గ్రామాలలో అనధికారికంగా నిర్వహిస్తున్న దాబాలపై పోలీసులు గురు వారం దాడులు నిర్వహించారు. లక్ష్మీపూర్ సరిహద్దు ప్రాంతంలో జాతీయ రహదారిపై అక్రమంగా ధాబాలు ఏర్పాటు చేసి మద్యం అమ్ముతున్న వారిపై కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని దాబా నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నెలల తరబడి దాబాలలో మద్యం అమ్ముతుండగా మామూళ్ళు అందకపోవడం వలన ప్రస్తుతం దాడులు జరిగాయని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఆరోపణలు అవాస్తవం

**వీడియో ద్వారా స్పష్టం చేసిన ఎంపీడీవో**



**టీ మీడియా , అక్టోబర్ 30 ,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల ఈజిఎస్ టిఏ దుగుట భార్గవ్ మరణానికి తనకు ఎలాంటి సంబంధం లేదని బెల్లంపల్లి ఎంపీడీవో మహేందర్ గురువారం వీడియో ద్వారా స్పష్టం చేశారు. ఈ నెల 28న జ్వరం, జాండీస్, తల సేమియా వ్యాధితో బాధపడుతూ భార్గవ్ మరణించాడు అని తెలిపారు. తాను టీఏ భార్గవ్ అంత్యక్రియలకు వెళ్లే క్రమంలో తనపై భౌతిక దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం అందిందని, దీంతో తాను అంత్యక్రియలకు వెళ్లకుండా వెన్నుతిరిగినట్లు తెలిపారు. బెల్లంపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్, మాజీ టిఏ గోమాస శ్రీకాంత్, ఈజీఎస్ ఈసీ అనిల్ కుమార్, ఈజీఎస్ ఏపీవో ఎస్టర్ డేవిడ్, జునుగురు సతీష్ అనే వ్యక్తులు తాను మామూళ్ల కోసం వేధిస్తున్నట్లు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని స్పష్టం చేశారు. ఈజీఎస్ పనులకు సంబంధించి 145 సైన్ బోర్డులు పెట్టకుండా రూ. 5.80 లక్షలు స్వాహా చేయడంతో ఈజీఎస్ సిబ్బందికి తాను మెమో ఇచ్చి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. టిఏ భార్గవ్ మరణాన్ని రాజకీయంగా వాడుకొని తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వీడియో ద్వారా ఎంపీడీవో మహేందర్ స్పష్టం చేశారు.

## వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**టీ మీడియా , అక్టోబర్ 30 ,మందమర్రి :** మండల పరిధిలోని సారంగపల్లి రెవెన్యూ గ్రామ శివారులో గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు నేలకొరిగిన వరి, పత్తి చేలను జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు నేలకొరిగిన వరిపొలాల నుండి నీటిని పూర్తిగా తొలగించాలని, వరి కొయ్యలను నిటారుగాపైకి లేపి కుచ్చులుగా కట్టుకోవాలని తద్వారా గాలి బాగా ఆడి కోత దశలో ఉన్న వరి పైరుకు ఎటువంటి బ్యాక్టీరియా శిలీంద్రపు జాతి తెగుళ్ల ఆశించకుండా ధాన్యము నాణ్యతను కాపాడవచ్చన్నారు. అదేవిధంగా పంట నష్టము పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించి రెండు మూడు రోజులలో పూర్తిస్థాయి సర్వేను మండల వ్యవసాయ అధికారుల ద్వారా చేపడతామని రైతులు అధైర్యపడవద్దని తెలిపారు. అనంతరం పత్తి రైతులు పత్తిని అమ్ముకోవడంలో ప్రతి రైతు మొబైల్ ప్లే స్టోర్ నుండి కపాస్ కిసాన్ అనే ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని స్లాట్ బుకింగ్ విధానం ద్వారా సిసిఐ కేంద్రాలకు వెళ్లాలని, కేవలం స్లాట్ బుకింగ్ పొందిన రైతుల వాహనాలను మాత్రమే సిసిఐ లో అనుమతించడం జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుకింగ్ సమయంలో ఓటీపీలు రావడంలో ఇబ్బందులు ఉన్నట్లయితే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద మొబైల్ నెంబర్ల మార్పు ప్రక్రియ చేసుకొని ఓటీపీలు పొంది స్లాట్ బుకింగ్ చేసుకుని పత్తిని సిసిఐ కేంద్రాల వద్దకు తీసుకెళ్లాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దపెల్లి వెంకటేశం, నసీరుద్దీన్, శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**టీ మీడియా , అక్టోబర్ 30 ,వనపర్తి:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్ర భుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేం ద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం చిట్యాల మార్కెట్ యార్డ్ లో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన వరి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆ వెంటనే వరి ధాన్యం సంచిని తూకం చేసి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్ర భుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర ల భిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తెలియజేశా రు. ప్రభుత్వం సన్న రకాలకు రూ. 500 బో నస్ ఇస్తుందని చెప్పారు. కాబట్టి రైతులు ప్ర భుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధా న్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధా న్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాల కు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. అనంతరం కలెక్టర్, ఎ మ్మెల్యే అక్కడే ఉన్న వరి ధాన్యం ఆరబెట్టే యంత్రాన్ని పరిశీలించి దానికి సంబంధించి న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, కొనుగోలు కేంద్రం ని ర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్ ని షాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అదనకు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, నాయకులు, ప్రజా ప్రతినిధు లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ట్రంప్ వ్యాఖ్యలను ఖండించే

# ధైర్యం మోదీకి లేదు

ఎన్నికల్లో ఓటు చోరీ ద్వారానే ఎన్?డీఏ అధికారం చేపట్టిందని రాహుల్ మరోసారి ఆరోపించారు. రెండు భారత్?దేశాలు ఉన్నాయని, అందులో ఒకటి అదానీ, అంబానీ, మోదీలదే అని విమర్శించారు. మరొకటి తనది, ప్రజలదేని, ఏమి చేసినా ఉద్యోగాలు రావని పేర్కొన్నారు. గురువారం బిహార్‌లోని నలందలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ ప్రధాని మోదీపై ఈ మేరకు విరుచుకుపడ్డారు.

'ఒక హిందూస్థాన్ అదానీ, అంబానీ, ప్రధాని మోదీలది. రెండో హిందూస్థాన్ మీది (ప్రజలు). రెండో దాంట్లో ఏమి చేసినా మీకు (ప్రజలు) ఉద్యోగాలు రావు. ఎందుకంటే ప్రధాని మోదీ అదానీ, అంబానీల చేత చైనా వస్తువులను విక్రయించాలని చూస్తున్నారు. వాటిని దేశ పౌరులతో పాటు బిహారీలు కొనుగోలు చేసేలా చూస్తున్నారు. ప్రధాని మోదీ ఇక్కడకు (బిహార్) వచ్చి యువతకు ఒక్క మాట చెప్పారు. బీజేపీ మొబైల్ డేటా ఛార్జీలను తగ్గించిందని చెప్పారు. తద్వారా యువత ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో రీల్స్ చేసుకుంటున్నారని చెప్పారు. నేను బిహార్ యువతను ఒక్కటి అడుగుతున్నాను. రీల్స్, ఇన్‌స్టా చూడటం ద్వారా ఏమైనా ప్రయోజనం ఉందా? ఇన్‌స్టా చూస్తే మీ జేబులోకి డబ్బు చేరుతుందా? మీరు ఇన్‌స్టా, ఫేస్‌బుక్ చూస్తే అంబానీ జేబులోకి డబ్బు వెళుతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

**'ఇందిరా గాంధీ అంత ధైర్యం మోదీకి లేదు'**

ప్రధాని మోదీని భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో పోల్చారు రాహుల్ గాంధీ. 1971 యుద్ధం సమయంలో ఇందిరా గాంధీ అమెరికా ముందు భయపడలేదని తలవంచలేదని, కానీ ప్రధాని మోదీకి ట్రంప్?ను ఎదిరించే సామర్థ్యం లేదని అన్నారు.' 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో భారత్?ను బెదిరించడానికి అమెరికా తన విమానాలను, నావికాదళాన్ని పంపింది. ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ, మీ నావికాదళానికి మేం భయపడం. మీరు చేయాల్సింది చేయండి. మేం చేయాల్సింది మేము చేస్తామని అన్నారు. ఇందిరా గాంధీ ఒక మహిళ. కానీ ఆమెకు ఒక పురుషుడి కంటే ఎక్కువ ధైర్యం ఉంది. నరేంద్ర మోదీ పిరికివారు. ఆయనకు అమెరికా అధ్యక్షుడిని ఎదిరించే సామర్థ్యం లేదు. నేను ఆయనను సవాలు చేస్తున్నా. నరేంద్ర మోదీకి ధైర్యం ఉంటే, బీహార్‌లో జరిగే ఏ సమావేశంలోనైనా , అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని అని చెప్పాలి. అలాగే ఆపరేషన్ సిందూర్‌ను ఆపలేదని కూడా చెప్పాలి. కానీ ఆయన అలా చేయలేరు. ట్రంప్ ఇప్పటికే 50 సార్లు మోదీని అవమానించారు. కానీ ట్రంప్ అబుద్ధం చెబుతున్నారని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్‌ను కలిసే ఛాన్స్ మోదీకి వచ్చింది. కానీ, ఆయన భయంతో ఆయనను కలవడం లేదు. ఆయన అజ్ఞాతంలో కూర్చున్నారు. ప్రధానికి అంత ధైర్యం లేదు' అని రాహుల్ గాంధీ విమర్శించారు.

## వర్షానికి రోడ్డు కృంగి భారీ గొయ్యి



**టీ మీడియా , అక్టోబర్ 30 ,హనుమకొండ :** వరంగల్ నగరంలో మొంథా తుఫానుతో బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలైన పోచమ్మ మైదాన్, శాంతినగర్ మర్రివెంకటయ్య, కాలనీ, వాసవి కాలనీ, సెకండ్ బ్యాంక్ కాలనీ, పృథ్వీ నగర్, ఫస్ట్ బ్యాంక్ కాలనీ, దేశాయిపేట రోడ్ తదితర ప్రాంతాలలో భారీ వర్షం కారణంగా ఇళ్లల్లోకి నీరు వెళ్లి వీధులన్నీ జలమయమై ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు. భారీ వర్షం కారణంగా గురువారం ఉదయం 8 గంటలకు దేశాయిపేట రోడ్, 80 ఫీట్ రోడ్ జంక్షన్ లో రోడ్డు కృంగి భారీ గొయ్యి ఏర్పడింది. ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలకు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. కావున అధికారులు అప్రమత్తమై తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## గోడ కూలి మహిళ మృతి

**టీ మీడియా , అక్టోబర్ 30 ,హనుమకొండ :** ఐనవోలు మండలం కొండపర్తి గ్రామంలో జరిగిన దుర్ఘటన స్థానికులను విషాదంలో ముంచింది. బుధవారం ఉదయం నుండి మొంథా తుఫాన్ తో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో రాత్రి సమయంలో ఓ ఇంటి గోడ కూలి, ఆ ఇంట్లో నిద్రిస్తున్న గద్దల సూరమ్మ(58) అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఐనవోలు తహసీల్దార్, రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన ఇళ్లను గుర్తించి గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.